మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 164 | ఆదివారం | 07 - 12 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## అటల్ సుపరిపాలన యాత్ర సమావేశంలో పనతల సురేష్



3లో..

# రిడ్జ్ స్కూల్ ను సందర్శించిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగర సమీపాన ఉన్న రిడ్జ్ స్కూల్ ను శనివారం ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) నగరూరు రాఘవేంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు రిడ్జ్ స్కూల్ యాజమాని గోపినాథ్, ప్రిన్సిపాల్ రాజ్ కమల్ ఆహ్వానం పలికారు. గోపినాథ్ తో కలిసి నగరూరు రాఘవేంద్ర స్కూల్ పరిసరాలు, తరగతి గదులను పరిశీలించారు. స్కూల్ లో విద్యార్థులకు కల్పించిన 2 లో..







## హోంగార్డుల సేవలు అభినందనీయం

- సమాజసేవ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానం
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : హోంగార్డుల సేవలు అభినందనీయమని, సమాజసేవ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా సేవలు అందజేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హోంగార్డుల ఆవిర్భావ 2 లో..

## 13న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలోని అన్ని కోర్టుల ప్రాంగణాలలో ఈ నెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకునే చైతన్య పరచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి సూచించారు. స్థానిక జిల్లా కోర్టు హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి 2 లో..

## 'సర్'లో తప్పుడు సమాచారం.. దేశంలోనే తొలిసారి కేసు నమోదు



8 లో..

- ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు వివరాలు సమర్పించిన నూర్జహాన్ కుటుంబం
- ఫోర్జరీ సంతకాలు బూత్ అధికారికి అందజేసినవని గుర్తింపు
- సూపర్‌వైజర్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదయింది

## ఇండిగోలో రద్దు విమానాల సంక్షోభం: క్షమాపణలు, రిఫండ్‌లపై క్లారిటీ



న్యూఢిల్లీ, డిసెంబర్ 06 ,మనగళం : దేశీయ విమానయాన సంస్థ ఇండిగో లో పైలట్ల కొరత, ప్రణాళికా లోపాల కారణంగా సంక్షోభం ఐదో రోజుకు చేరుకుంది. వందలాది విమానాలు రద్దు కావడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ 8 లో..

## పాక్ పార్లమెంట్ సమావేశాల్లో గాడిద..



- సభ మధ్యలో ఊహించని కలకలం
- భద్రతా లోపంపై తీవ్ర విమర్శలు
- సోషల్ మీడియాలో నవ్వుల వెల్లువ

ఇస్లామాబాద్, డిసెంబర్ 6 మనగళం, పాకిస్థాన్ పార్లమెంట్‌లో శుక్రవారం జరిగిన సమావేశం ఒక్కసారిగా హాస్యాస్పద వాతావరణానికి మారిపోయింది. జాతీయ అసెంబ్లీ సమావేశం నడుస్తుండగా, బయట ఎక్కడి నుంచో ఒక గాడిద లోపలకు దూసుకొచ్చింది. సభ్యులు గంభీర చర్చల్లో నిమగ్నమై ఉండగానే అది ఒక్కసారిగా చర్చల మధ్యకు చొచ్చుకొచ్చి అందరినీ సంచలనానికి గురిచేసింది. ఎటువంటి 2 లో..

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



2 లో..

## రక్షణ, వాణిజ్యం, ఇంధనంపై ఒప్పందాలు కుదిరాయి



న్యూఢిల్లీ, డిసెంబర్ 06, మనగళం, రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్ పర్యటించారు. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీతో ఆయన సమావేశమై, ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు రక్షణ, వాణిజ్యం, ఇంధనం, సాంకేతికతతో సహా కీలక రంగాల్లో పలు 2 లో..

## హెూంగార్డుల సేవలు అభినందనీయం



దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హెూంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. అన్ని విభాగాలు, బందోబస్తు విధులలో బాగా పని చేస్తున్నారన్నారు. సాధారణ డ్యూటీలు మొదలుకొని, క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారని చెప్పారు. క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందితో సమానంగానే హెూంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. అనంతరం హెూంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. తదనంతరం పదవీ విరమణ పొందిన శ్రీనివాస శెట్టి, శేషమ్మ, వీరమ్మ, హసినా బేగం హెూంగార్డులను జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సన్మానించారు. ఒక్కొక్కరికి రూ. 2 లక్షల కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ మోహన్, కర్నూల్ డీఎస్పి బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, హెూమ్ గార్డ్ డీస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, సీఐలు మధుసుధన్ రావు, చంద్రబాబు నాయుడు, నాగరాజా రావు, మన్సురుద్దీన్, ఆర్ ఐలు పోతల రాజు, జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు మహేశ్వరరెడ్డి, హుస్సేన్, ప్రదీప్, కల్పన, మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్

బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఇన్సూరెన్స్ న్యాయవాదులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కర్నూలు డిపో మేనేజర్స్, బ్యాంక్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడారు. కోర్టులలో పెండింగ్ ఉన్న మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు, బ్యాంక్, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కక్షిదారులు రాజీ పూర్వకంగా పరిష్కరించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్స్, ఎపీయస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధా రాణి, ఇన్సూరెన్స్ న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, బ్యాంకుల లీడ్ డివిజనల్ మేనేజర్ రామచంద్ర రావు, బ్యాంక్ మేనేజర్స్, చిట్ ఫండ్ అధికారులు పాల్గొన్నారు.

## పాక్ పార్లమెంట్ సమావేశాల్లో గాడిద..

అడ్డంకులు లేకుండానే అసెంబ్లీ హాల్‌లోకి వచ్చిన ఆ గాడిద మొదట కూర్చీల వద్ద ఆగి చుట్టూ చూస్తూ నిలబడింది. వెంటనే అక్కడున్న భద్రతా సిబ్బంది దానిని బయటకు పంపేందుకు ప్రయత్నించగా, గాడిద భయపడి ఈదురు దూకుడు మొదలుపెట్టింది. సభ్యుల కుర్చీల మధ్య అటూ ఇటూ పరిగెత్తుతూ అలజడి రేపింది. కొందరు ఎంపీలు ఆందోళనతో కుర్చీలను వదిలి పక్కకు జరిగిపోగా, మరికొందరు సభ్యులు పరిస్థితిని చూసి నవ్వులు ఆపుకోలేకపోయారు.

ఈ ఘటనపై అసెంబ్లీ భద్రతా విధానాలపై ప్రశ్నలు వెల్లువెత్తాయి. దేశంలో అత్యున్నత శాసనసభ భవనంలోకే ఒక జంతువు ఇంత ఈజీగా ఎలా ప్రవేశించగలిగిందన్న విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. పార్లమెంట్ భద్రతా వ్యవస్థలో చెల్లాచెదురైన లోపాలను ఇది స్పష్టంగా చూపిందని కొంతమంది సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సెనేట్ చైర్మన్ యూసఫ్ రజా గిలానీ ఈ ఘటనను చూసి హాస్యంగా స్పందించారు. "మన చట్టాల్లో జంతువులు కూడా తమ పాత్ర కోరుతున్నాయేమో" అని వ్యాఖ్యానించడంతో సభలో నవ్వుల వెల్లువ పుట్టింది. కొంతమంది సభ్యులు చప్పట్లు కూడా కొట్టారు. ఈ మొత్తం ఘటనను అక్కడే ఉన్న కొందరు తమ మొబైల్‌ల్లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో వీడియో క్షణాల్లో వైరల్ అయింది. నెటిజన్లు ఈ సంఘటనపై సరదా వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో హడావుడి సృష్టించారు. పాక్ రాజకీయాలపై వ్యంగ్యంగా కామెంట్లు చేస్తూ గాడిదను అసెంబ్లీలో 'అత్యంత నిష్కపట సభ్యుడు' అంటూ పలు మీమ్స్ షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ భద్రత విభాగం ఈ ఘటనపై అంతర్గత విచారణ చేపట్టగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని భద్రతా అధికారులు హామీ ఇచ్చారు.

## రిడ్జ్ స్కూల్ ను సందర్శించిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర





వసతులపై వారు చర్చించారు. ఈ సందర్భంగా నగరూరు రాఘవేంద్రను రిడ్జ్ యాజమాని గోపినాథ్, ప్రిన్సిపాల్ రాజ్ కమల్, ఉపాధ్యాయులు సన్మానించారు. బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా దిన్నెదేవరపాడు సమీపానున్న శ్రీచైతన్య స్కూల్ ను ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర సందర్శించారు. శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రంగారెడ్డితో మౌలిక వసతులపై నగరూరు రాఘవేంద్ర చర్చించారు. అనంతరం నగరూరు రాఘవేంద్రను శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రంగారెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఆయా కార్యక్రమాలలో బీజేపీ జిల్లా నాయకులు, దిలీప్ శర్మ, వావిలాల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణ యాదవ్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

మనగళం, నంద్యాల : నల్లి, ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో స్క్రబ్ టైపస్ వ్యాధి నియంత్రణపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మల్లీశ్వరి, డీఎంహెచ్ ఓ వెంకటరమణ, రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శ్రీనివాసరావు, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులతో కలెక్టర్ చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలన్నారు. జ్వరం లక్షణాలు కనబడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ అని పిలిచే ఈ వ్యాధి చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందని, ముఖ్యంగా పొలాలు, గడ్డి ప్రదేశాలు, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డాక్టర్లు కలెక్టర్ కు నివేదించారు. చిగ్గర్ కాటు వేసిన ప్రదేశంలో నల్లని మచ్చ (ఎస్కార్) కనిపించడం ఈ వ్యాధికి ప్రత్యేక లక్షణమన్నారు. 5 రోజులకుపైగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, బలహీనత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే స్క్రబ్ టైఫస్ అనుమానం కలుగుతుందని, రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ వ్యాధి పూర్తిగా నయమయ్యేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్సీసైక్లిన్ లేదా అజీథ్రోమైసిన్ వంటివి వైద్యుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. పొలాలు, గడ్డి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పూర్తిచేతుల చొక్కాలు, పూర్తి ప్యాంట్లు, మూసివున్న బూట్లు ధరించి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నేలపై కూర్చోవడం తప్పనిసరి అయితే గుడ్డ లేదా పరుపు ఉపయోగించాలని, ఇళ్ల చుట్టూ గడ్డి, పొదలు తొలగించి శుభ్రతను కాపాడాలన్నారు. అలాగే గ్రామ పరిసరాల్లో మైట్ నివాసాలను తగ్గించేందుకు అవసరమైన చోట కీటకనాశకాలు ఉపయోగించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యక్తి నుంచి వ్యక్తికి పాకదని, ఇది పూర్తిగా చిగ్గర్ కాటు ద్వారా మాత్రమే వస్తుందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## రక్షణ, వాణిజ్యం, ఇంధనంపై ఒప్పందాలు కుదిరాయి

ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. 'రికార్సిప్రొకల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్ సపోర్ట్' ఒప్పందం ప్రకారం ఇరు దేశాల సైనిక బలగాలు, నౌకలు, విమానాలు లాజిస్టిక్ మద్దతు కోసం ఒకరినొకరు సౌకర్యాలను వినియోగించుకోవచ్చు.

%ూ%-400 స్క్వాడ్రన్ల అదనపు డెలివరీలు, %ూఖ%-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌లు, %ూ%-500 అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్ షీల్డ్ వ్యవస్థల కొనుగోలుపై చర్చలు జరిగాయి. మేక్ ఇన్ ఇండియా చొరవ కింద ఏకే-203 రైఫిళ్లు, బ్రహ్మోస్ క్షిపణులు, రష్యా నుంచి సరఫరా అయ్యే రక్షణ పరికరాల విడిభాగాలు, ఇతర ఉత్పత్తుల ఉమ్మడి తయారీని ప్రోత్సహించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. 2024-25 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 68.7 బిలియన్లకు చేరగా, 2030 నాటికి 100 బిలియన్లకు పెంచాలని నిర్ణయించారు.

ఇంధన భద్రత, పౌర అణు సహకారం భారత్-రష్యా భాగస్వామ్యంలో కీలక స్థానం కలిగి ఉన్నాయి. తక్కువ ధరకే ముడి చమురును నిరంతరాయంగా సరఫరా చేయడానికి పుతిన్ కట్టుబడి ఉంటారని ప్రకటించారు.



కుడంకుళం అణు విద్యుత్ కేంద్రానికి సంబంధించి, చిన్న రియాక్టర్ల తయారీపై చర్చలు జరిపారు. ఇరు దేశాల పౌరులు తాత్కాలికంగా పని చేసేందుకు తాత్కాలిక కార్మిక కార్యకలాపాల ఒప్పందంపై కూడా సంతకాలు జరిగాయి. రష్యా పౌరులకు 30 రోజుల ఉచిత ఇ-టూరిస్ట్ వీసా, అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరే అవకాశాన్ని కూడా భారత్ అందిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**– జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సాయి ఉదయ్, రంగప్ప**




మనగళం, కర్నూలు సిటీ : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కర్నూలు జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు డిసెంబర్ 4, 5 తేదీల్లో ఆలూరులో నిర్వహించామన్నారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ పాల్గొన్నారని, ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం, ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టేందుకు చేపట్టే పోరాటాలపై చర్చించామన్నారు. జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం, ఆదోని మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణ రద్దు, ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో మౌలిక వసతులు , సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వసతి, రాయలసీమ యూనివర్సిటీ ఉర్దూ యూనివర్సిటీ క్లస్టర్ యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని తీర్మానాలు చేశామని వివరించారు. ఈ తీర్మానాలపై ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు. అనంతరం నూతన ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీని 25 మందితో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సాయి ఉదయ్ , జిల్లా కార్యదర్శిగా రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సంయుక్త , అంజి, శశిధర్, జిల్లా సహాయ కార్యదర్శిగా ఆర్యన్, రాము, ఉమేష్, వినోద్, ఆహ్వానితునిగా అబుబక్కర్ తోపాటు 14 మందిని జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ప్రజా కళలను ప్రోత్సహిద్దాం



మనగళం, కర్నూలు సిటీ : ప్రజా కళలను ప్రోత్సహించాలని, ప్రజలలో దాగి ఉన్న కలలను బయటికి తీసి వాటిని ప్రదర్శించడం ద్వారా కలలను రక్షించడానికి కృషి చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు కార్మికులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగనున్న సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయడం కోసం రాయలసీమ జిల్లాల కళాకారుల వర్క్ షాప్ ను కర్నూలు నగరం కార్మిక కర్షక భవన్ నందు నిర్వహించారు. సీఐటీయూ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. శ్రమయే సర్వసంపదలకు మూలంఅనే అంశాన్ని మహాసభల సందర్భంగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళుతున్నట్లు చెప్పారు. శ్రమ మొత్తాన్ని ఈరోజు కార్పొరేట్ సంస్థలు దోచుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు వారికి అండగా ఉంటూ శ్రమ దోపిడీకి సహకరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా కళల ద్వారా సమశక్తి విలువ ఏమిటో శ్రామికులకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. శ్రామికులు ఐక్యంగా ఉండడానికి ఇష్టపడని పాలకులు మతం, కులం పేరుతో విభజించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షులు బసవరాజు, అనంతపురం జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శ్రీనివాసులు, కడప ప్రజానాట్యమండలి కార్యదర్శి రమణ, కర్నూలు జిల్లా ప్రజానాట్యమండలి నాయకులు లోకేష్, నాగ, సుంకన్న, బతకన్నా, నోమేశ్వరి, సుబ్బరాయుడు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ విజేత కర్నూలు జట్టు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీల విజేతగా కర్నూలు జిల్లా జట్టు నిలిచిందని పోటీల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి తెలిపారు. ఫైనల్స్ లో వైజాగ్ జిల్లా జట్టు పై కర్నూలు జిల్లా జట్టు 19-16 గోల్స్ తేడాతో గెలుపొంది ఛాంపియన్ గా నిలిచింది. రెండవ స్థానంలో వైజాగ్ నిలువగా,మూడవ స్థానంలో వెస్ట్ గోదావరి జట్టు,ఈస్ట్ గోదావరి జిల్లా జట్లు సంయుక్తంగా నిలిచాయి. ఈ సందర్భంగా శనివారం స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. జిల్లా క్రీడల ఇంఛార్జి అభివృద్ధి అధికారి భూపతిరావు,జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయకుమార్, ఒలింపిక్ కార్యనిర్వహిన కార్యదర్శి సునిల్ కుమార్ , అంతర్జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు వెంకటేష్,సీనియర్ క్రీడాకారుడు ఫణీంద్ర విజేత జట్లకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15 - 20 నుంచి కోల్కత్తా వేదికగా జరగబోయే 54 వ జాతీయ స్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు ప్రభాకర్, రావూఫ్,దుర్గా ప్రసాద్,పోటీల పరిశీలకులు పాల్గొన్నారు.

## మహిళలకు స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్




మనగళం, కర్నూలు సిటీ : మహిళలకు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ అని యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. ప్రపంచ మేధావి, బహుజనుల ఆరాధ్య దైవం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని మద్దూరు నగర్ లోని యస్సీ, యస్టీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళకు సముచిత స్థానం, సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

## ఎల్లమ్మ గుడి నుంచి రోడ్డు వేయించండి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ కోడుమూరు రోడ్డు సమీపంలోని ఎల్లమ్మ గుడి నుంచి కాలనీ చివర బీసీ కాలనీ చర్చి వరకు ప్రధాన రోడ్డును వేయించాలని ఐద్వా ఆధ్వర్యంలో కార్పొరేషన్ కమిషనర్ పి విశ్వనాథ్ కు వినతి పత్రం అందజేశారు. ఐద్వా సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ అలివేలు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్ శ్యామల, నాయకులు అనసూయ, గోహర్,పాషా, సహదాబి తదితరులు రోడ్డు సమస్యను కమిషనర్ కు వివరించారు. రోడ్డు శిథిలావస్థకు చేరుకుందని, వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన కమిషనర్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అటల్ సుపరిపాలన యాత్ర సమావేశంలో పనతల సురేష్





మనగళం, కర్నూలు సిటీ : బీజేపీ రాష్ట్ర కమిటీ సూచన మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. అనంతరం మౌర్య ఇన్ లో ఏర్పాటు చేసిన "అటల్ సుపరిపాలన యాత్ర" కార్యక్రమం ప్రిపరేషన్ మీటింగ్ నిర్వహించారు. తదనంతరం విగ్రహ ఆవిష్కరణ ప్రదేశం, బహిరంగ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. "అటల్ సందేశ్ యాత్ర" లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలోని, ప్రధాన కూడళ్లలో మాజీ భారత ప్రధానమంత్రి, భారతరత్నదివంగత అటల్ బిహారి వాజపేయి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా కర్నూలు నగరం నందు శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్ కూడలిలో విగ్రహం ఏర్పాటు చేయుటకు పరివేక్షించారు. బీజేపీ యస్సీ మోర్చా పనతల సురేష్, రాష్ట్ర యువ మోర్చా సునిల్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ అంకాల్ రెడ్డి గీతమాధురి, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, మాజీ ఎమ్మెల్యే మురళికృష్ణ, నాగరాజు, విట్టా రమేష్, రంగస్వామి, రామస్వామి, సందడిసుధాకర్, రాష్ట్ర జిల్లా అసెంబ్లీ ముఖ్యనాయకులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పనతల సురేష్ సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పులగోపాల్, జయశ్రీ మాలతి, అనితరెడ్డి, సుజాత, రాఘవేంద్ర, రవికుమార్, సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**




మనగళం, కర్నూలు సిటీ : ఉగాది నాటికి జిల్లాకు నిర్దేశించిన 14 వేల ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హౌసింగ్ పురోగతిపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాల పురోగతి నిరాశాజనకంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితులలోనూ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎంఏవై -2.0 గ్రామీణ్ సర్వేలో భాగంగా మొత్తం 30,980 గృహాలను సర్వే చేయడం పూర్తయిందని, సంబంధిత గృహాలకు అర్హత పరిశీలన ప్రక్రియ పనులను చేయడంలో తుగ్గలి మండలం వారు బాగా చేశారన్నారు. మిగిలిన మండలాలు కూడా అర్హత పరిశీలన ప్రక్రియ పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆప్షన్3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో గుర్తించిన లోపాలను ఈ నెల 20వ తేదీలోపు సంబంధిత ఏజెన్సీలు సరిచేయాలని, గడువు దాటితే ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు ప్రారంభిస్తామనే విషయాన్ని సంబంధిత కాంట్రాక్టర్ లకు తెలియచేయాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐహెచ్హెచ్ఎల్ శాంక్షన్ అయిన వాటిలో కల్లూరు మండలం 67 శాతం పనులను బాగా పూర్తి చేశారన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఇంటింటికి వెళ్లి దశల వారీగా డబ్బులు మంజూరు అవుతాయని లబ్ధిదారులకు చెప్పడం ద్వారా ఐహెచ్హెచ్ఎల్ పనులలో పురోగతి వస్తుందని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డ్వామా పిడి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలి సిఐటియు

మన గలం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సి ఐ టి యు. కోడూ మూరు మండల అధ్యక్షులు జిపి వీరన్న. అంగనవాడి నాయకురాలు అరుణ. రజియా. హైమావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి . అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలి అనేక డిమాండ్లతో కూడిన వినతి పత్రం వీరి ఆధ్వర్యంలో ఈనెల డిసెంబర్ 12వ తేదీన కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు మా సమస్యల పరిష్కారం కొరకు కర్నూలుకు వెళుతున్నామని తెలియజేస్తూ వినతి పత్రం ఐసిడిఎస్ కోడుమూరు ప్రాజెక్ట్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ ముర్తుజా గారికి ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో చంద్రమ్మ. సుజాత. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశైలంలో దీక్ష విరమణ చేసిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మనగళం శ్రీశైలం పవిత్ర కార్తీకమాసంలో శివదీక్ష స్వీకరించి 41 రోజుల మండల దీక్షను పూర్తి చేసి శ్రీశైల క్షేత్రంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి దీక్ష విరమణ చేశారు. జ్యోతిర్ముడి సమర్పించేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ ఇన్చార్జ్ వై.యుగంధర్రెడ్డి తదితరులు ఉన్నారు.



## జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

మన గలము కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు స్థానికంగా గల జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సందర్శించారు నేటి నుంచి ప్రారంభించబడిన 10 వ తరగతి వందరోజుల ప్రణాళిక లో భాగంగా, విద్యార్థుల యొక్క సామర్థ్యాలను, పటణ శక్తిని , పరీక్షించడం జరిగినది. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించేటట్లు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ప్రత్యేక క్లాసుల లో ఉన్న విద్యార్థులకు ,అల్పా హారము ఇచ్చేందుకు కూడా సుముఖత వ్యక్తం చేయడం జరిగినది. పాఠశాల యందలి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈసారి పదవ తరగతి లో ఉత్తీర్ణత 90శాతం ఉండేటట్లు చూడాలని ఆదేశించడం జరిగింది . విద్యార్థి సంఘ నాయకుడు ఏ ఐ ఎస్ ఎఫ్ లీడర్ రంగస్వామి డి ఈవో దృష్టికి, రోడ్డుపైన ఉన్న బంకుల వలన విద్యార్థులు జరిగే అనార్థాలను వివరించడం జరిగింది. అందుకు స్పందించిన విద్యాశాఖ అధికారి, కలెక్టర్ మేడం వారితో ఈ విషయమై చర్చించి జిల్లాలోని ,ఏ పాఠశాల సముదాయానికి దగ్గరలో ఉన్న బంకులు, అన్నిటిని తొలగించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు, అనిత కుమారి, ఎల్లారెడ్డి, సోమశేఖర్ ఆదా మ్ షఫీ, ఫిజికల్ డైరెక్టర్ కిషోర్, సురేంద్ర నాయుడుల, కృష్ణమోహన్, కుమార్ నాయుడు, పుల్లయ్య మరియు ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## ఆలూరులో ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు.






( ఆలూరు మనగళం ):ఆలూరు మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో స్థానికంగా వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం వేడుకలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మరియు భక్తులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. శనివారం వేకువజామునే స్వామి వారికీ అభిషేకం, మరియు హనుమాన్ చాలీసా పారాయణం చేసి, ప్రత్యేక అలంకరణతో పూజలు చేసారు. అనంతరం హనుమాన్ సర్కిల్ నందు దాతలు మెకానిక్ శేఖర్, సతీమణి భారతి దంపతుల చేతులమీదుగా దాదాపు 900 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హిందూ సమ్మేళనం విచ్చేయుచున్న డోన్ ఎమ్మెల్యే




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణం నందు ఆదివారం ఉదయం హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నటువంటి మాజీ కేంద్రమంత్రి, డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మరియు కోట్ల రాఘవేంద్ర రెడ్డి రేపు ఉదయం 9 గంటలకి కోడుమూరు లోని రాములవారి దేవాలయం దగ్గరికి విచ్చేయుచున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హేమాద్రి రెడ్డి, మాజీ సర్పంచ్ శిబిలత మేడం, కేఈ రాంబాబు సర్పంచ్ భాగ్యరత్న , ఆంధ్రయ గుంతకంటి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కావున హిందూ బంధువులు మరియు కోట్ల అభిమానులు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా అభిమానులకు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అంబేడ్కర్ కు ఘన నివాళి

మనగళం, కర్నూలు సిటీ : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బీజేపీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. కర్నూలు నగరంలో అంబేడ్కర్ విగ్రహానికి కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేడ్కర్ చేసిన త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పదాధికారులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి




మనగళం, కర్నూలు సిటీ : పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కార్మిక సభనులోని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల మూడో తేదీన తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవ కేంద్రంలో రైతన్న మీకోసం వర్క్ షాప్ ను నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలి అదే పంచ సూత్రాల లక్ష్యన్నారు. అందులో నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు, సాంకేతికత ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వాల మద్దతు లాంటి ముఖ్యంగా చెప్పారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 46 , 85,838 మంది రైతు ఖాతాల్లో 6310 కోట్లు జమ, 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం ద్వారా రైతులకు రు-1654 కోట్లు లబ్ధి సబ్సిడీపై మేలైన విత్తనాలు ఎరువుల పంపిణీ, కాలువల పూడికతీత సకాలంలో నీటి విడుదల వాన నీటిని సంరక్షణ నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు మెరుగైన సాగునీటి విధానం ఎం.ఎస్.పి, ఎంఐఎస్ ద్వారా రైతుల దగ్గర నుండి పంటలను కొనుగోలు చేసి ఆదుకోవడం లాంటివి ప్రధానంగా చెప్పారు. ముఖ్యమంత్రి మాటలకు చేతలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకపోగా అన్ని ధరల పతనం అయ్యాయని చెప్పారు. గుంటూరు కేంద్రంగా మిర్చి యార్డులో కొన్ని వేల క్వింటాళ్ల మిర్చి అమ్మకం జరిగింది దానికి మద్దతు ధర లేదు జూన్ జూలైలో పొగాకు 2024లో క్వింటా 18000 ఉంటే 2025లో నాలుగు ఐదు ఆరు వేలు కూడా దక్కలేదన్నారు. చిత్తూరు జిల్లాలో లక్ష ఎకరాల్లో మామిడి పంట పండిస్తే ప్రభుత్వం ప్రకటించిన పది రూపాయల కూడా రాలేదన్నారు. అన్నమయ్య లో బొప్పాయి అరటి కడప, అనంతపురం జిల్లాలలో అరటి కి మద్దతు ధర లభించక రైతు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. 42 వేల కోట్ల ఖర్చు చేసి హార్టికల్చర్ రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం అన్నారు. కర్నూలు జిల్లాలో పండించిన ఉల్లికి కేజీ రూపాయి చొప్పున అమ్మకం జరగగా ప్రభుత్వం మార్కెట్ ద్వారా 1200 రూపాయలకు క్వింటాకు అనే విధంగా ముందుకు వచ్చింది కానీ ఒక వారం కూడా కొనలేదు తర్వాత హెక్టారుకు 50,000 రైతుల ఖాతాలో వేస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు. పత్తి 5 లక్షల ఎకరాలు సాగు కాగా కాటన్ జెండింగ్ మిల్లులు ప్రేమ శాతం ఉందని కొనకుండా రైతులను మోసం చేసిందన్నారు. కరువు కాటకాల్లో తుఫాను సందర్భాల్లో నష్టపోయిన పంటలను స్వచ్ఛంద బీమా పథకం ద్వారా ఆదుకుంటామని చెప్పారు. పంటల బీమా 10, 15 శాతం మాత్రమే అమలు అవుతుంది .ప్రభుత్వం ఉచిత పంటల భీమా పథకం అమలు చేయాలి. ఏ పంట వేసిన పంటల భీమా అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ క్రాప్ ద్వారా రైతులను నష్టపరిహారం అందించాలని చెప్పారు. ముఖ్యమంత్రి నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు. వేదవతికి రూ. 200 వేలకోట్లు, రాజోలి ఆర్డిఎస్ కుడికాలువకు రూ.1800 వేలకోట్లు ఇస్తే పూర్తి అవుతాయి అన్నారు. ఇప్పటికే అనేక ప్రాజెక్టులు ప్రారంభించి మధ్యలో ఆగిపోయి ఉన్నాయి. వాటికి నిధులు కేటాయించి పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.50,000, 80 వేలకోట్ల తోపోలవరం ద్వారా నదులను అనుసంధానం చేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తారని చెప్పారు. ఇవి కాంట్రాక్టుల కోసం చేపట్టే ప్రాజెక్టులు తప్ప వ్యవసాయం కోసం రైతుల కోసం కానే కాదన్నారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే నిలిచిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర పాల్గొన్నారు.

## శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి 7వ వార్షికోత్సవ మహోత్సవం.

( ఆలూరు మనగళం ): కర్నూలు జిల్లా, ఆలూరు మండల కేంద్రంలో మారుతీ నగర్లో స్థానికంగా వెలిసిన శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం నందు స్వామి 7వ వార్షికోత్సవ మహోత్సవ పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. మాలధారణ అయ్యప్పలు కోట శ్రీ భీమలింగేశ్వర స్వామి వారికీ పంచామృతాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం నుండి అయ్యప్ప స్వామి ఆలయం వరకు శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి చిత్రపటంతో గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి వారికి వార్షికోత్సవ సందర్బంగా పంచామృత అభిషేకాలు, పూజకం, పదియేనిమిది మెట్లతో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు మరియు భక్తులు, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని, తీర్థ ప్రసాదలు స్వీకరించారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

హాహాకారాల మధ్య సంబురాలా?

ఒక ఏడాది పూర్తికాకముందే కాంగ్రెస్ పాలకుల అసలు రంగు బయటపడింది. తులం బంగారం తుస్సుమన్నది. వృద్ధాప్య పింఛన్ గురించి ఏనాడూ మాట్లాడింది లేదు. పెంచకపోయినా పర్లేదు, గత ప్రభుత్వం ఇచ్చిన దానికే ఇప్పుడు దిక్కులేదు. రైతు భరోసా రెండుసార్లు మాత్రమే ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్లకు సంబంధించి నియామక ఉత్తర్వులు ఇవ్వడానికి చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం కండ్లు కాయలుకాసేలా రెండేండ్లుగా ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ కిట్లు బంద్ అయ్యాయి. కొత్త ఇండ్లు కట్టించకపోగా ఉన్న ఇండ్లను కూల్చేశారు. గురుకులాలు కునారిల్లుతున్నాయి. మరణ మృదంగాలు మోగుతూ గురుకులాల్లో ఆత్మహత్యల సంఖ్య ఏనాడో 100 దాటింది. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒక్క డీఏ మాత్రమే ప్రకటించారు. పీఆర్సీ నివేదిక తయారైనా దాన్ని వెంటనే అమలుచేయాల్సి వస్తుంద న్న భయంతో స్వీకరించడం లేదు. అవును, ఇతర రాష్ట్రాలతో అసలు పోటీయే లేదు. ఎందుకంటే, దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఐదు డీఏలు పెండింగ్‌లో లేవు. ఏ ముఖ్యమంత్రి కూడా ఉద్యోగులను ఈ విధంగా దగా చేయలేదు. ఏ పథకం నిలిపివేసి ఉద్యోగుల బకాయిలు చెల్లించమంటారని ఎవరూ అడగలేదు. 'నన్ను కోసినా చిల్లిగవ్వ కూడా మీకు రాదు' అనడం ఎంతటి దౌర్భాగ్యం. అవి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అనాల్సిన మాటలేనా? ఉద్యోగులు నరమాంస భక్షకులు కాదు గదా! రాష్ట్ర ఆర్థిక అధోగతిని చూసి స్వయంగా వారే కొన్ని డిమాండ్ల విషయంలో సర్దుకుపోతున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం వారి సహనానికి పరీక్ష పెడుతున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు ఎవరి సంక్షేమానికి వ్యతిరేకులు కాదు. ఏ సంక్షేమ పథకం నిలిపివేయాలని వారు కోరడం లేదు. తమ సం క్షేమం కూడా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఢిల్లీలో తమను చెప్పుల దొంగల్లా చూస్తున్నారని చెప్తూనే సీఎం 59 సార్లు ఢిల్లీకి వెళ్తే, ఇక్కడ మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతున్నారు. రాష్ట్రంలో ఒక్క కొత్త పరిశ్రమ వచ్చిన దాఖలాలు లేవు. కానీ, రూ. లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వేలాది ఉద్యోగాలు వచ్చాయని ఉపన్యాసాల్లో, ప్రకటనల్లో ఊదరగొడుతున్నారు. ప్రతిచోట, ప్రతిసారి భూసేకరణ వివాదాస్పదమవుతున్నది. పరిశ్రమలకు భూసేకరణ పేరిట అస్మదీయులకు భూసంతర్పణ చేస్తున్న వైనం కనిపిస్తున్నది. భూ దందాలకు అంతులేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ కుదేలైంది. వేలాది వెంచర్లు, లక్షలాది అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు నిలిచిపోయాయి. పర్యవసానంగా రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పడిపోయింది. హైకోర్టు మొట్టికాయలు సర్కార్‌కు అలవాటైపోయాయి. శ్రీశైలం ఎడమ కాలువ సొరంగంలో చిక్కుకుపోయిన మృతదేహాల అచూకీ తెలియదు. ఇక 8 ఏండ్లు గా ప్రతిష్ఠాత్మకంగా నడిచిన మెట్రో భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. ఎల్ అండ్ టీ లాం టి కంపెనీలు వెళ్లిపోతుంటే కొత్త కంపెనీలు వస్తున్నాయంటూ ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించడం దారుణం. ఇటుక పేర్చకుండానే ఇందిరమ్మ ఇళ్లు తయారవుతున్నాయి. తట్ట మట్టి తవ్వకుండా ప్రాజెక్టులు పూర్తవుతున్నాయి. అన్ని మాటల్లోనే, ప్రకటనల్లోనే. అం దాల పోటీలు నిర్వహించి అబాసుపాలయ్యారు. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్టు ఒలింపిక్ క్రీడలు నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం. ఇవన్నీ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే అనేది నిర్వివాదాంశం. దాదాపు దశాబ్దకాలం విజయవంతంగా నడిచిన, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. సొంత భవనాలు నిర్మించకపోవడంతో, అద్దెలు చెల్లించకపోవడంతో విద్యార్థులు రోడ్డున పడుతున్న వార్తలను మనం రోజు చూస్తున్నాం. పురుగుల అన్నం, నీళ్లచారు, కుళ్లిన కోడిగుడ్లు, పాడైపోయి న కూరగాయలు.. ఇదీ విద్యార్థుల మెనూ. కలు షితాహారం మూలంగా విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. గురుకుల అడ్మిషన్లకు గిరాకీ తగ్గింది. ఐఐటీ, నీట్ సాధించేవారి సంఖ్య కూడా పడిపోయింది. గురుకులాలపై కేసీఆర్ ముద్ర చెరిపివేయడానికి నేటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తెరమీదికి తెచ్చింది. ఒక్కో గురుకులానికి కోటి రూపాయ లు కూడా విడుదల చేయలేని ఈ ప్రభుత్వం ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయిస్తామని చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం స్పష్టమవుతున్నది. పైగా వీటి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అడగడం విచి త్రం. ఇంకా మూసీ సుందరీకరణ పేరుమీద రూ.లక్షన్నర కోట్లు కావాలని కేంద్రాన్ని రాష్ట్ర సర్కార్ కోరింది. ఇవన్నీ అస్మదీయులకు లాభాలు, అధిష్ఠానానికి మూటల కోసమే అన్నది జగమెరిగిన సత్యం. ఇక హిల్ట్ పాలసీ వెనుక లక్షల కోట్ల రూపాయల అవినీతి పారనున్నది. 9,292 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు అతి స్వల్ప ధరలకు అప్పగించడం ద్వారా లక్షల కోట్ల రూపాయలు చేతులు మారనున్నాయి. సహచర, సంబంధిత శాఖల మంత్రుల ప్రమేయం లేకుండానే విధాన రూపకల్పనలు జరిగిపోతున్నాయి. సంబంధిత శాఖ మంత్రి లేకుండా సమీక్షలూ జరుగుతున్నాయి. మంత్రు ల మధ్య సయోధ్య ఒక మిథ్య. సెమిస్టర్‌కు ఒకసారి ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు సమ్మెకు దిగుతున్నాయి. చోటా మోటా కాంట్రాక్టర్లు తమ బిల్లుల కోసం సచివాలయంలో మెరుపు సమ్మెకు సిద్ధమవుతున్నారు. నియంత్రణ లేని ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్తమైంది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయమే రాష్ట్రాన్ని నడిపిస్తున్నది. 24 నెలల్లో రెండున్నర లక్షల కోట్లు రుణం తీసుకున్న ఈ ప్రభుత్వం ఒక్క ఉపయోగకరమైన ప్రాజెక్టును తలపెట్టకపోవడం శోచనీయం. రైతులు, మహిళలు, ఉద్యోగులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, విద్యార్థులు.. ఇలా అన్నివర్గాలవారు ఈ రెండేండ్ల ప్రజావంచనను భరించలేక ఇక్కట్ల పాలవుతున్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సోయి లోపించింది. ఆంధ్ర సంస్థలకు, బినామీలకు, సెల్ కంపెనీలకు కాంట్రాక్టులు తరలిపోతున్నాయి. మరో పదేండ్లు తానే సీఎంగా ఉంటానని పదే పదే చెప్పుకోవడం ముఖ్యమంత్రిలోని అభద్రతాభావాన్ని తెలియజేస్తున్నది. బీసీ రిజర్వేషన్ల విషయంలో తీర్మానాలు, చట్టాలు, జీవోలు అమలుపరచలేమని తెలిసీ డ్రామా చేశారు. బస్తా యూరియా కోసం పడిగాపులు కాసి కొంతమంది రైతులు ప్రాణాలు పో గొట్టుకున్నారు. ఒకపక్క గిట్టుబాటు ధర లేక రైతులు గొల్లుమంటున్నారు. పత్తి రైతుల గోస చెప్పటానికి లేదు. ఆంధ్ర నుంచి దిగుమతి అయిన అధికారులు, సలహాదారులు, మ్యూజిక్ డైరెక్టర్లు నేడు ప్రభుత్వానికి దగ్గరయ్యారు, కావలసినవారయ్యారు. ప్రభుత్వ పెద్దల నోటి వెంట నుంచి తెలంగాణ అనే పదమే వినపడటం లేదు. అందుకేనేమో ముఖ్యమంత్రి సభలకు జనం నుంచి స్పందన కరువైంది. ఆ సభలు వెలవెలబోతున్నాయి. పాలకులకు పట్టులేక పాలన పాడెక్కింది. మంత్రులు ఎవరేం మాట్లాడుతారో తెలియదు. ఇన్ని వైఫల్యాల మధ్య విజయోత్సవాలు జరుపుతున్నామనడం హాస్యాస్పదం.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గౌరు





మనగళం, కల్లూరు అర్బన్ : కల్లూరు అర్బన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శనివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజలు చేశారు. 21వ వార్డులోని ఎన్జీవోస్ కాలనీ, ఎప్సీఐ కాలనీ-2 లో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు,సీసీ డ్రెయిన్లు, డబ్ల్యూఎం రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా 20 వ వార్డ్ వాసవీ నగర్, జయరాం నగర్ లో రూ. 50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్, 26 వ వార్డ్ సవరమ్మ కాలనీలో రూ. 82 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. 35 వ వార్డ్ పరిధిలోని ఉమా మహేశ్వర నగర్, కల్లూరు ఎస్టేట్ నాగుల కట్ట నందు రూ. 67 లక్షలతో చేపట్టనున్న డబ్ల్యూబీఎం రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమాలలో నగర మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు మండలం కన్వీనర్ బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజీ గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ చరణ్ కుమార్ యాదవ్, బీసన్న, వెంకట స్వామి, శ్రీను, రవి, సతీశ్, రవి ప్రకాష్ రెడ్డి, ఏళ్ల నాగన్న, కొటేశ్ గౌడ్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు







మన గళం డోన్ : పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సూచనలతో , నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సలహాలతో , బిజెపి మోర్చా మాజీ నంద్యాల అధ్యక్షులు భరణి రమేష్ గారు ఆధ్వర్యం లో అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. డోన్ లో పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భారత రాజ్యంగా నిర్మాత భారత రత్నా అవార్డ్ గ్రహీత భారత దేశం లోనే నాయకులుకు విగ్రహాలు ప్రతిష్టలో అత్యధిక విగ్రహాలు నెల కోలిపింది ఒక . అంబేద్కర్ గారికే అని తెలిపారు. మరియు అంబేద్కర్ పేరు మీద స్టాంపులు విడుదల చేసింది బిజెపి ప్రభుత్వం అని తెలియజేశారు. అగ్ర కులాలకు సైతం 10% రిజర్వేషన్ కల్పించిందా మా బిజెపి ప్రభుత్వం, కులాలలో ఏబిసిడి వర్గీకరణ తీసుకొచ్చిన ప్రభుత్వం కూడా మా బిజెపి ప్రభుత్వం, భారతదేశం అభివృద్ధిలో ముందుకు వెళుతుందంటే దానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగం వన్ నేషన్ వన్ రేషన్ పథకం తీసుకొచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పథకాన్ని కూడా మా ప్రభుత్వం సాధిస్తుంది. ఒకే దేశం ఒకే కులం కూటమికి ప్రభుత్వం సహకారంతో సాధించుకుందాం భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు :-అరబోలు వీరేష్ , రాజపుత్ కమలేష్ ,రామచంద్ర నాయుడు , జీవి చలపతిరావు , రామయ్య, ,అశోక్ కుమార్ , లక్ష్మణ్, నాగరాజు .రమణ, కిరణ్ , సుధాకర్, శివ, రవికుమార్, విజయ్, పాల్గొన్నారు.

## కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల సిబ్బందితో కర్నూలు స్మార్ట్ సిటీ అంశంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగర అభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికలు, అమలు విధానాలు, మౌలిక వసతుల విస్తరణపై కలెక్టర్ దృష్టిసారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించి తాగునీటి నిరంతర సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, పచ్చదనం పెంపు, పార్కులు, రవాణా వ్యవస్థ, ఔటర్ రింగ్ రోడ్, ఫ్లై ఓవర్లు, కేసీ కెనాల్, తుంగభద్ర, హంద్రీ నదుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రణాళికల్లో చేర్చాలని సూచించారు. జలశక్తి, అమృత్, పీఎం గతి శక్తి, స్వచ్ఛ భారత్, స్వదేశ దర్శన్, నేషనల్ గ్రీన్ ఎయిర్ వంటి కేంద్ర పథకాల నుండి నిధులు పొందేలా శాఖల సమన్వయంతో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని సూచించారు. మార్చి నెలాఖరు లోపు అన్ని డీపీఆర్‌లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. ప్రణాళికల రూపకల్పనలో మంత్రి టీజీ భరత్, ఇన్‌చార్జి మంత్రి, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు సూచనలను కూడా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, టీపీఎస్ అంజాద్ బాషా, డీఈలు గిరిరాజ్, పవన్, కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



మన గళం కోడుమూరు: బడుగు బలహీన వర్గంలో జన్మించి బడి బయటనే చదువుకొని అనేక అవమానాలు దిగమింగి ఉన్నత అభ్యాసం చేసి ప్రపంచం మేధావిగా కీర్తించబడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బిరుకుల మునిస్వామి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుటకు రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. శనివారం మండల పరిధిలోని అంపయ్య సర్కిల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గల అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో అంగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ప్రజలకు అందించారని అన్నారు. ఎస్సీలు, ఎస్టీలు అధికారంలోకి రావాలని ఆకాంక్షించారని తెలిపారు. కార్యక్రమంలో కే సింగరయ్య, కే భీముడు, కే డ్రైవర్, ఎస్ తిక్కన్న, కొప్పుల రాజు, బట్టి దాసు, కాలవ గడ్డి హరి, మల్లయ్య, మాల శీను, తొలిసాపురం రంగమని పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ






మనగళం, తుగ్గలి : తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మనోహర చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కే. ఇ. శ్యామ్ కుమార్, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు, రంగస్వామి నాయుడు కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, హౌసింగ్ డైరెక్టర్ రామకృష్ణ లక్ష్మీనారాయణ తిమ్మప్ప రంగన్న తదితరులు నందమూరి మోహన్ కృష్ణ, నందమూరి రూప తో కలిసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## త్రిసాయుధ దళాల సేవలు ప్రశంసనీయం

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల : త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తన వంతు విరాళాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ రక్షణలో త్రిసాయుధ దళాల త్యాగాలు, సేవలు సమానతరహా లేనివి అని, వారి కృషి దేశ ప్రజలకు ఎల్లప్పుడూ గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రతా వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేకంగా అభినందించారు. త్రిసాయుధ దళాల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహకారం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ, సిబ్బంది రఫిక్ అహ్మద్, పుష్పలత, క్యామరిన్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## సేవలో శ్రీమంతురాలు... షేక్ షబానా

– ఆమె సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం..





మన గళం న్యూస్ మార్కాపురం...సమాజంలో కొందరు మానవతావాదులు అందిస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి. తోటి మనుషులు పడుతున్న బాధలను చూసి చలించిపోయి చేతనైన మేర సాయం అందిస్తూ గొప్ప మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఏ ఆసరా లేని అనాథ పిల్లలకు మౌలిక సౌకర్యాలు అందిస్తూ అండగా ఉంటున్నారు. ఎదుటి మనిషి కన్నీరు తుడవడానికి ఏ బంధమూ ఉండనక్కర్లేదని.. స్పందించే హృదయం ఉంటే చాలని నిరూపిస్తున్నారు. అంధకారమయమైన వారి జీవితాల్లో వెలుగురేఖలా నిలుస్తున్నారు ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం లోని బిజెపి మైనార్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు షేక్ షబానా కుటుంబ సభ్యుల ఆసరా లేని అనేక మంది పిల్లలను ఆదుకోవాలనే తలంపు, జన్మభూమి రుణం తీర్చుకోవాలనే భావనతో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక పాఠశాలను ఏర్పాటుచేసిన ఓ స్వచ్ఛంద సేవా సంస్థకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలను షేక్ షబానా పొందుతున్నరు . ఆమె సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు మార్కాపురం పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక పాఠశాల నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మైనార్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు షేక్ షబానా, తెదేపా నాయకులు చిలకపాటి చిన్న హాజరయ్యారు. చలికాలం నేపథ్యంలో పాఠశాల సిబ్బంది అభ్యర్థన మేరకు దివ్యాంగులకు అవసరమైన దుప్పట్లు, దిండ్లు, చాపలను షేక్ షబానా తన ఆర్థిక సహాయంతో పాఠశాల ప్రిన్సిపల్స్ భాను, అనితల కు అందించారు. గతంలో కూడా మానసిక వికలాంగుల పాఠశాలకు అవసరమైన అవసరాలను ఎన్నో తీర్చినందుకు పాఠశాల సిబ్బంది షేక్ షబానాకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి వయోవృద్ధులు, దివ్యాంగుల నడుమ ఈ కార్యక్రమం నిర్వహించి వారికి నా చేతనయినంతలో సహాయ సహకారాలు అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని షేక్ షబానా తెలిపారు.

## విప్లవమాత్మక వీరుడు అంబేద్కర్ ..



మన గళం అవుకు : విప్లవమాత్మక వీరుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు నాగాంజనేయులు శనివారం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజల మదిలో ఎల్లవేళల ఉన్నాడు అని, ఆయన శారీరకంగా మన దగ్గర లేకపోయినా ఆయన ఆశలు, ఆశయాలు ప్రజల మదిలో ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాజి సత్యమన్న , కోడూరు వెంకటేశ్వర్లు, జిలుగు వెంకటకృష్ణ ,సిపిఐ సహాయ కార్యదర్శి అందే రమేష్ , వెంకటరమణ, మధు, సోను ,చైతన్య శెట్టి, కంబగిరి ,చంద్రనాయక్, రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి



మన గళం,ప్యాపిలి : ప్యాపిలి మండలం అలేబాద్ తాండ గ్రామం సమీపంలో అర్ధరాత్రి ఆటో అదుపుతప్పి డివైడర్‌ను డీ కొట్టడంతో ఆరు మందికి గాయాలు డోన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాగేంద్రమ్మ, హనుమక్క ఇద్దరు మహిళలు మృతి చెందారు.ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి గాయాలు. వీరిది కర్నూల్ జిల్లా క్రిష్ణగిరి మండలం రామకృష్ణాపురం చెందినవారని గుర్తించినపోలీసులు. వీరు ఆటోలో కాశిరెడ్డి నాయన ఆరాధన ఉత్సవాలకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలిపారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎంపీ నాగరాజు

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి ఎంపీ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గొప్ప సంస్కర్త అయిన అంబేద్కర్ దేశానికి ఆదర్శవంతుడని కొనియాడారు. రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్న ఆయన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## టీటీడీ ఆలయం నిర్మాణానికి బీహార్ ప్రభుత్వం అంగీకారం

మన గళం : బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో టీటీడీ ఆలయం నిర్మించేందుకు బీహార్ ప్రభుత్వం అంగీకరించడంపై టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పాట్నాలో టీటీడీ ఆలయం నిర్మాణానికి బీహార్ ప్రభుత్వం అంగీకారం.. 10.11 ఎకరాల భూమి కేటాయింపుతిరుమల : బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో టీటీడీ ఆలయం నిర్మించేందుకు బీహార్ ప్రభుత్వం అంగీకరించడంపై టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతయ అమృత్ ఈ మేరకు టీటీడీ చైర్మన్‌కు లేఖ రాశారు.

# పార్ట్ టైమ్ టీచర్ల నియామకానికి చర్యలు చేపట్టాలి.

– వార్డెన్ లను కాంట్రాక్ట్ విధానంలోకి మార్పు చేయాలి. – 8 నెలల కరోనా వేతనాలు వచ్చేలా చూడాలి.
– జిల్లా సమగ్ర శిక్ష ఏపిసి ను కోరిన మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి.

( ఆలూరు మనగళం ) : జిల్లాలోని ఏపీ మోడల్ హాస్టల్( కె జి బి వి టైప్ 4) లో పార్ట్ టైమ్ టీచర్ల నియామకానికి చర్యలు చేపట్టాలని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ లోక్ నాథ్ ను కలసి విన్నతిపత్రం అందించినట్లు మోడల్ హాస్టల్స్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి శనివారం తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ లో చేప్పట్టిన నియామకాల్లో 9 హాస్టల్ లో పార్ట్ టైమ్ టీచర్స్ విధుల్లో చేరి వదిలేశారని తిరిగి తదుపరి వారితో నియామకం చేయాలని ఉత్తర్వులు వచ్చాయన్నారు. పార్ట్ టైమ్ టీచర్ల నియామకాలు చేపట్టకపోవడంతో వార్డెన్లు 24 గంటల విధులు నిర్వహించలేక అనారోగ్యాల పాలవుతూ కుటుంబాలకు దూరం అవుతున్నారన్నారు. అలాగే పది ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపద్యంలో స్టడీ నిర్వహించే వారు లేక ఫలితాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే హాస్టల్ సిబ్బందికి కరోనా సమయంలో 8 నెలల వేతనాలు రాలేదని,అలాగే వార్డెన్ లను కాంట్రాక్ట్ లోకి మార్పు చేయాలని కోరగా ఉన్నత అధికార్ల దృష్టికి సమస్యలని తీసుకెళ్తానని ఎపిసి హామీ ఇచ్చినట్లు తెలిపారు.




## ముగతి గ్రామంలో రైతులకు యూరియ పంపిణీ చేసిన:టిడిపి నాయకులు..

నందవరం డిసెంబర్ 06 మనగళం న్యూస్ : నందవరం మండల పరిధిలోని ముగ గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ఆదేశాల మేరకు టిడిపి మండల నాయకులు ముగతి భార్గవ్ యాదవ్, ముగతి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు, కొండారెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రశాంతిలు గ్రామ సచివాలయం నందు రైతులకు యురియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని అన్నారు. అదేవిధంగా రైతులందరికీ యూరియా కొరత లేకుండా ప్రభుత్వం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కడబూరి,చింతకాయల హనుమన్న, చింతకాయల హనుమన్న, మాజీ ఉప సర్పంచ్ తాయన్న, రామకృష్ణ,



# సి.బెళగల్‌లో కోటి సంతకాల సేకరణ సక్సెస్

మన గళం కోడుమూరు: వైఎస్ జగన్ తీసుకువచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించడం దారుణమని వైఎస్సార్ సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పేద, బడుగు,బలహీనవర్గాల వారి అభిప్రాయాల్ని సంతకాల రూపంలో సేకరించామని, ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. సి.బెళగల్ మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి కావడంతో శనివారం ఆ పేపర్లను మండల పార్టీ నాయకులు డాక్టర్ సతీష్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేసిన మండల పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే వైద్య విద్య పూర్తిగా కార్పొరేట్ కబంధ హస్తాల్లోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే వైద్య కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైద్య విద్యను ప్రభుత్వమే పేద విద్యార్థులకు ఉచితంగా అందించాలని అన్నారు. ఈ నెల 13వ తేదీన అన్ని నియోజకవర్గాల నుంచి భారీగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఉన్న సంతకాల పత్రాలను ఓ ప్రత్యేక వాహనంలో కేంద్ర పార్టీ కార్యాలయం తాడేపల్లికి పంపిస్తామని తెలిపారు. ఈ నెల 16వ తేదీన కోటి సంతకాల సేకరణ, ప్రైవేటీకరణ వల్ల నష్టాన్ని తెలియజేసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి గవర్నర్‌కి వినతి పత్రం



ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, కోడుమూరు మండల కన్వీనర్ రమేష్ నాయుడు, బూత్ కమిటీ జిల్లా కార్యదర్శి తులసి రెడ్డి, కోడుమూరు నియోజవర్గం డాక్టర్స్ వింగు విభాగం అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు హారున్, మండల ట్రెజరర్ వెంకటేష్, మండల వైఎస్ఆర్ సిపి ఉపాధ్యక్షులు లచ్చప్ప,మండల ప్రధాన కార్యదర్శి బాయి కాటి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# రెడ్ క్రాస్‌ను బలోపేతం చేయాలి- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల: జిల్లాలో రక్తం కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు జి. రాజకుమారి కమిటీ సభ్యులను సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కమిటీ నూతన సమావేశం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ (కేసీ కెనాల్ కాంపౌండ్) లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ (జేఆర్ సీ) యూనిట్లను, ప్రతి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ (వైఆర్ సీ) బృందాలను ఏర్పాటు చేసి దాదాపు లక్ష మంది విద్యార్థులను రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై శిక్షణ ఇచ్చి రెడ్ క్రాస్ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విపత్కర పరిస్థితుల్లో సేవలందించేందుకు రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యాన్ని సిద్ధం చేయాలని, వైద్యుల సహకారంతో చెంచు గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యత్వాలను విస్తృతంగా పెంచాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఈ సమావేశంలో చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిషితా



రెడ్డి, డాక్టర్ అరుణకుమారి, ఉస్మాన్ భాషా, పేరు సోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పితామహుడు అంబేడ్కర్

**- మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**

మనగళం, కర్నూలు సిటీ : భారత రాజ్యాంగ (నిర్మాత) పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పాత బస్టాండు లోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయ, ఆర్థిక, రాజకీయ, సంఘ సంస్కర్తగా అంటరానితనం నిర్మూలనకు పాటు పడ్డారని గుర్తు చేశారు. మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, ప్రపంచ మేధావులలో అగ్రగన్యుడని భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యన్ సి బజారన్న, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి



మహేంద్ర నాయుడు, డాక్టర్ సుభాన్, ఐఎన్ టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, జాన్ సదానందం, రామాంజనేయులు, మాలిక్ భాష, కేశవ రెడ్డి, ఆసిఫ్ అలీ ఖాన్, రంగస్వామి,సలీం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలిత కళా వేదిక విజయవాడ వారిచే సాంప్రదాయ నృత్య ప్రదర్శన.

మనగళం శ్రీశైలం :నిత్య కళారాధనశ్రీ లలిత దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (06.12.2025) శ్రీ లలిత కళావేదిక, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీవిఘ్నం రాజంభజే, శివపంచాక్షరీ, అఖిలాండేశ్వరి, శంభో శివశంభో, తాండవనృత్యకరీ, ఓం నమశ్శివాయ తదితర గీతాలకు దేవిక, భవిష్య, కీర్తి, బిందు, చైత్ర, తరుణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




# మహా పాదయాత్ర మరియు హిందువుల ఆత్మీయ సమ్మేళన సభ జయప్రదం చేయండి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణం నందు జరగబోవు మహా పాదయాత్ర మరియు హిందువుల ఆత్మీయ సమ్మేళన సభ ను విజయవంతం చేయుట కొరకు శనివారం ఉదయం ఎద్దుల మహేశ్వర్ రెడ్డి పుర ప్రజలకు కరపత్రాలను అందజేసి హృదయపూర్వక ఆత్మీయ స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి మరియు హరిహర క్షేత్ర శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు ఈ కార్యక్రమము ఉదయం శ్రీ రాముల వారి దేవాలయం నుండి మహా పాదయాత్ర ప్రారంభమవుతుంది ఈ మహా పాదయాత్రలో పురప్రజలు విరివిగా పాల్గొని పాదయాత్ర ద్వారా కోడుమూరులో గల హరిహర క్షేత్ర శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే



హిందూ సమ్మేళనం బహిరంగ సభకు అందరూ హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు అలాగే దేవాలయ కమిటీ మరియు కుల సంఘ పెద్దలందరిని మరియు స్థానిక ప్రభుత్వ అధికారులను అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందిని ఈ సందర్భంగా ఆహ్వానించారు హిందూ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున హిందూ బంధువులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితిసభ్యులు మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ వ్యాధి గుర్తింపు, నివారణకు చర్యలు



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : సెంట్రల్ ఇన్ ట్యూట్ ఆఫ్ కాన్సర్ డీటెక్షన్ అండ్ ప్రీవెన్షన్ స్థాపన కోసం శనివారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేటు బిల్లును ప్రవేశపెట్టడానికి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను అనుమతి కోరగా అనుమతి లభించింది. ఈ సందర్భంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలలో జిల్లా కేంద్రంతో పాటు భారతదేశం అంతటా ఉన్న అన్ని జిల్లాల్లో కేంద్రాలతో క్యాన్సర్ గుర్తించడం, నిరోధించడం, క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడం గురించి అవగాహన కల్పించడానికి, క్యాన్సర్ స్క్రీనింగ్, గుర్తింపు, నివారణను సరసమైన నిర్ణయం తీసుకురావడానికి వాటికి సంబంధించిన విషయాల కోసం అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలుగా వాల్మీకి బోయలను చేర్చడానికి, దానితో అనుసంధానించబడిన విషయాల కోసం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి తాను అనుమతి కోరుతున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను కోరారు. లోక్ సభ స్పీకర్ అనుమతి ఇస్తూ అనుకూలంగా వచ్చిన సభ్యులు, వ్యతిరేకత వ్యక్తం చేయని సభ్యులు, నా అభిప్రాయం ప్రకారం, అవును అనే దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోబడిందని లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా ప్రకటించారు.

# అనిల్ అంబానీ గ్రూప్‌పై ఈడీ అరుదైన చర్య



న్యూఢిల్లీ , డిసెంబర్ 6 , మనగళం : అనిల్ అంబానీ, అతని వ్యాపార సమూహంపై జరుగుతున్న మనీ తారుమారు, రుణ మోసం, ఆర్థిక అవకతవకల దర్యాప్తు మరింత వేగం అందుకుంది. యెస్ బ్యాంక్‌తో పాటు రిలయన్స్ హోం ఫైనాన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ సహా అనేక లావాదేవీలపై నెలలుగా జరుగుతున్న పరిశీలనలో కీలక ఆధారాలు లభించడంతో, దర్యాప్తు సంస్థ ఒక భారీ చర్య చేపట్టింది. ఏకంగా వెయ్యికి పైగా కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది.

ఈ దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, ప్రజా నిధులైన వేల కోట్ల రూపాయలను కొన్ని ఉపకంపెనీలకు చుట్టుముట్టే విధంగా మళ్లించడం, ఒక కంపెనీ తీసుకున్న రుణాన్ని మరో కంపెనీ చెల్లింపులకు వాడటం, బిల్లుల పేరుతో పెద్ద మొత్తాలను దాటవేయడం వంటి ఎన్నో అసాధారణ లావాదేవీలు నిర్ధారణకు వచ్చాయి. ఈ సంఘటనలన్నీ కలిపి, గ్రూప్‌లో నిధుల ప్రవాహం పట్ల తీవ్ర సందేహాలు రేకెత్తించాయి. దాంతో విచారణ సంస్థ మరోసారి పెద్ద మొత్తంలో ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఆదేశించింది.

ఈ తాత్కాలిక జప్తులో రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన ఏడు ఆస్తులు, రిలయన్స్ పవర్‌కు చెందిన రెండు ఆస్తులు, వేరే సంస్థకు చెందిన తొమ్మిది విలువైన ఆస్తులు, బ్యాంకుల్లో నిల్వ ఉన్న నిధులు, స్థిర డిపాజిట్లు, జాబితా చేయని పెట్టుబడులు అన్నీ చేరాయి. ఇవన్నీ కలిపి దాదాపు ఒకటిన్నర వేల కోట్లకు చేరిన విలువ. దీనికంటే ముందు జరిగిన దర్యాప్తుల్లో కూడా వేల కోట్ల ఆస్తులు ఇప్పటికే స్వాధీనం కావడంతో, మొత్తం విలువ పది వేల కోట్లను దాటింది.

యెస్ బ్యాంక్ పెట్టుబడి చేసిన నిధులు రెండు మూడు సంవత్సరాల్లోనే నిర్వృద్ధ దశలోకి వెళ్లిన తీరు పరిశీలకులకు మరింత అనుమానాస్పదమైంది. రుణాలను సకాలంలో వినియోగించాలి అన్న నిబంధనలను పాటించకుండా, కొన్ని కంపెనీలకు అదే దారిలో మళ్లించడం, పరోక్ష మార్గాల్లో పెట్టుబడుల రూపంలో తిరిగి పంపించడం వంటి చర్యలు రుణ నిబంధనల్ని పూర్తిగా అతిక్రమించినట్లుగా కనిపించాయి.

ఈ వ్యవహారంలో తొమ్మిది పెద్ద బ్యాంకులు అనిల్ అంబానీ గ్రూప్‌కు సంబంధించిన రుణాలను మోసపూరిత రుణాలుగా గుర్తించి అధికారిక నివేదికలు పంపాయి. మిగిలి ఉన్న బకాయిల మొత్తం నలభై వేల కోట్లకు పైగా ఉందని స్పష్టమవడంతో, గ్రూప్ పై ఆర్థిక ఒత్తిడి మరింతగా పెరిగింది. విచారణలో బయటపడుతున్న ప్రతి కొత్త విషయం ప్రజా నిధుల నిర్వహణలో తీవ్ర లోపాలను సూచిస్తున్నట్లు నిపుణుల అభిప్రాయం.

దర్యాప్తు ప్రతి దశలో కీలకమైన ఆధారాలు దొరకడంతో, అనిల్ అంబానీ సమూహంపై విచారణ ఇంకా పటిష్టంగా కొనసాగనుందని, రాబోయే రోజుల్లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ఘటన దేశ ఆర్థిక రంగాన్ని ఒక్కసారిగా కుదిపేసి వ్యాపార ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

# బీమా కొనేటప్పుడు జాగ్రత్తలు - ముందుగా తెలుసుకుంటేనే భద్రత

హైదరాబాద్ , డిసెంబర్ 6 ,మన గళం : ఇటీవలి కాలంలో వైద్య ఖర్చులు అమాంతం పెరగడంతో మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు పెద్ద భారం అయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో జీవ బీమా, ఆరోగ్య బీమా ఎంతో మందికి రక్షణగా నిలుస్తున్నాయి. అయితే ఏ కంపెనీ బీమా తీసుకోవాలి? ఏ పాలసీ మంచిది? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే సందేహాలు చాలా మందికి వస్తుంటాయి. తప్పుడు ఎంపిక చేసుకుంటే అత్యవసర సమయంలో ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే మంచి బీమా కంపెనీని గుర్తించడానికి తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలను ఇక్కడ పరిశీలిద్దాం. బీమా కొనేటప్పుడు చాలా మంది తక్కువ ప్రీమియం ఉన్న పాలసీలను చూసి వెంటనే నిర్ణయాలు తీసుకుంటారు. అయితే ప్రీమియం తక్కువగా ఉన్నంత మాత్రాన అది మంచి బీమా అని కాదు. దాంట్లో ముఖ్యంగా చూసుకోవాల్సింది క్లెయిమ్ సెటిల్మెంట్ శాతం. ఒక కంపెనీ 98%–%99 శాతం క్లెయిమ్‌లు పరిష్కరిస్తే అది నమ్మదగిన సంస్థగా భావించవచ్చు. కానీ తక్కువ శాతం సెటిల్మెంట్ ఉన్న కంపెనీలు అత్యవసర సమయంలో కస్టమర్లను ఇబ్బందులకు గురిచేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. క్లెయిమ్‌లతో పాటు ఆ కంపెనీపై ఉన్న ఫిర్యాదులు, కస్టమర్ రేటింగ్‌లు కూడా చాలా కీలకంగా పరిగణించాలి. ఒక కంపెనీపై తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయంటే అక్కడ సేవలు సరిగా లేవని అర్థం. అలాగే ఒక కంపెనీలో ఎక్కువ మంది తమ పాలసీలను సంవత్సరాల తరబడి కొనసాగిస్తుంటే%౫% ఆ సంస్థ సేవలు కస్టమర్లకు సంతృప్తిని ఇస్తున్నాయని సూచిస్తుంది. బీమా కంపెనీ స్థిరత్వం గురించి కూడా తప్పక తెలుసుకోవాలి.

# మద్దతు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలి

**– మొక్కజొన్న రైతులు నష్టపోకుండా చూడాలి – ట్రేడర్లను ఆదేశించిన కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు ప్రకటించిన కనీస మద్దతు ధర కు (ఎంఎస్పీ) తగ్గకుండా, ట్రేడర్లు కొనుగోలు చేసి, రైతులు నష్టపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ పంటలకు మార్కెటింగ్ చేసే అంశం పై జిల్లా కలెక్టర్ ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కజొన్నకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,400 కనీస మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. రైతులు పండించిన మొక్కజొన్నను ఈ ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని ట్రేడర్లను ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు ఈ అంశంలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు తూకాల్లో మోసాలు జరగకుండా యంత్రాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో తూకాల యంత్రాలలో లోపాలు గమనించి సంబంధిత వారికి జరిమానాలు విధించామని గుర్తు చేశారు. అనంతరం ట్రేడర్లు మాట్లాడుతూ రైతులకు నష్టం రాకుండా కనీస మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోలు చేస్తామని వెల్లడించారు. అయితే, నగరంలోని లారీ అసోసియేషన్ రవాణా ధరలను అధికంగా నిర్ణయించడంతో తమకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను



పరిష్కరించాలని కోరగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్‌డీఎం రామచంద్ర రావు, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ నిషేధం

**– పాల్పడినా, ప్రోత్సహించినా శిక్ష తప్పదు**
**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి**






మనగళం, కర్నూలు సిటీ : ర్యాగింగ్ నిషేధమని, ఈ చర్యకు పాల్పడినా, ప్రోత్సహించినా శిక్ష తప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి హెచ్చరించారు. జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ యాజమాన్యం నూతన విద్యార్థులకు కొరకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి జడ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జడ్జి ప్రసంగించారు. ప్రతి ఒక్క విద్యార్థి ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్ దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు గురించి వివరించారు. ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయని తెలిపారు. నేరం తీవ్రత మేరకు శిక్ష పరిమాణం మారుతుందిని వివరిచారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన శిక్ష విధించబడుతుందని, దీంతో విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛల గురించి వివరించారు. సమానత్వం, న్యాయం, మానవ గౌరవం, మానవ హక్కుల రక్షణ కోసం యువత నిలబడాలని సూచించారు. విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు గురైతే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 సమాచారం చేరవేస్తే బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ సెక్రటరీ సుబ్బారెడ్డి,మేనేజింగ్ ట్రస్టీ రాఘవరెడ్డి, ట్రస్టీ ఏకంభర రెడ్డి, డైరెక్టర్ వై.మురళీధర రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగలక్ష్మి రెడ్డి, డెంటల్ డాక్టర్ పావని, కాలేజీ లెక్చరర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ‘సర్’లో తప్పుడు సమాచారం.. దేశంలోనే తొలిసారి కేసు నమోదు

లక్నో, డిసెంబర్ 06 ,మనగళం, : ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో నూర్జహాన్ కుటుంబం తప్పుడు సమాచారం ఇచ్చిన సంఘటన దేశంలోనే తొలిసారిగా నమోదైంది. రాంపూర్ జిల్లాలో నివసిస్తున్న నూర్జహాన్ కుటుంబం, ఆమె ఇద్దరు కుమారులు అమీర్ ఖాన్, డానిష్ ఖాన్ చాలా కాలంగా దుబాయ్, కువైట్‌లో ఉన్నప్పటికీ, ఫారమ్‌లో రాంపూర్‌లోనే నివసిస్తున్నట్టు ప్రకటించారు.

సర్ ఫారమ్‌లో ఇచ్చిన ఈ సమాచారం డిజిటలైజేషన్ సమయంలో తప్పుగా ఉండటం గుర్తించబడింది. కుమారుల సంతకాలు ఫోర్జరీగా గుర్తించబడినందున, బూత్ స్థాయి అధికారులు వివరాలను సూపర్‌వైజర్‌కు అందజేశారు. సూపర్‌వైజర్ ఈ ఫిర్యాదును ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 31 కింద నమోదుచేశారు. ఈ ఫిర్యాదును ఆధారంగా రాంపూర్ పోలీస్ సిబ్బంది నూర్జహాన్ కుటుంబంపై కేసు నమోదు చేశారు. పౌర ప్రతినిధ్య చట్టం ప్రకారం, సర్ ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు దేశంలోనే ఇది తొలి కేసు. ఈ కేసు ద్వారా ప్రజలందరూ ఓటర్ల జాబితా సవరణలో నిజాయితీతో వ్యవహరించడం ఎంత ముఖ్యమో తెలుసుకోవచ్చు.

ప్రస్తుత కాలంలో, దేశంలో ఎన్నికల సరళత మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో విశ్వసనీయతను పెంపొందించడం ముఖ్యమని అధికారులు సూచించారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల అధికారిక రికార్డులు, స్థానిక ఎన్నికల ఫలితాలు మరియు ప్రజల విశ్వాసం ప్రభావితమవుతుందని చెప్పారు.

నూర్జహాన్ కుటుంబంపై కేసు నమోదు చేయడం ద్వారా, సర్ ప్రాజెక్ట్‌లో నిజాయితీని నిర్ధారించడం, తప్పుదారి వెళ్లే కుటుంబాలపై చర్యలు తీసుకోవడం ప్రారంభమయ్యింది.

ఈ ఘటన దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో కచ్చితత్వాన్ని, పద్ధతిని మరింత బలపరుస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ఇండిగోలో రద్దు విమానాల సంక్షోభం: క్షమాపణలు, రిఫండ్‌లపై క్లారిటీ

నేపథ్యంలో కష్టమర్లకు కలిగిన అసౌకర్యానికి హృదయపూర్వకంగా క్షమాపణలు తెలిపిన ఇండిగో రిఫండ్‌ల ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించింది. కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితిలోకి తీసుకురావడానికి తమ బృందాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నాయని తెలిపింది. శనివారం రద్దయిన విమానాల సంఖ్య 850కి తగ్గించగలిగామని, రాబోయే రోజుల్లో మరింత తగ్గిస్తామని ఇండిగో భరోసా ఇచ్చింది.

కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇండిగో యాజమాన్యానికి కఠిన ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న రిఫండ్‌ల మొత్తాన్ని రాత్రి 8 గంటల లోపు క్లియర్ చేయాలని, లగేజీని 48 గంటల్లో గుర్తించి ప్రయాణికులకు అందించాలని స్పష్టంగా సూచించింది. ఆ గడువులో సమస్యలు పరిష్కరించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. విమానాల రద్దుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు ఉపశమనం కల్పించేందుకు భారతీయ రైల్వే శాఖ 37 ప్రీమియం రైళ్లకు 116 అదనపు కోచ్‌లను జత చేస్తూ 114 అదనపు ట్రిప్పులు అందుబాటులోకి రానున్నట్లు ప్రకటించింది. మొత్తం ఇండిగో సంక్షోభ పరిష్కారానికి సంస్థ, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.




## హైదరాబాద్ - యూపీఐ లావాదేవీల్లో దేశంలోనే అగ్రస్థానం

హైదరాబాద్ , డిసెంబర్ 6 ,మనగళం,డిజిటల్ ఇండియా లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ చెల్లింపులు విస్తృతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా యూపీఐ వ్యవస్థ ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొందుతోంది. ఇదే సందర్భంలో హైదరాబాద్ నగరం డిజిటల్ ట్రాన్సాక్షన్లో కొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది యూపీఐ వినియోగం 33 శాతం పెరిగి దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.

ప్రత్యేక సర్వే ప్రకారం దక్షిణ భారతదేశ పెద్ద, మధ్య తరహా నగరాల్లో యూపీఐ వినియోగం వేగంగా పెరుగుతుండగా%ా% వాటిలో హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచింది. చిన్న కొనుగోళ్ల నుంచి పెద్ద మొత్తాల వరకు అందరూ యూపీఐ యాప్స్‌ను వినియోగించడం, వ్యాపారులు నగదు బదులు ఆన్‌లైన్ ద్వారా తీసుకోవడం నగరంలో డిజిటల్ చెల్లింపుల విశ్వాసాన్ని పెంచింది.

దేశంలోని 120 నగరాల్లో 6 వేల మందికి పైగా వినియోగదారులపై జరిపిన హౌ అర్బన్ ఇండియా పేస్ సర్వేలో%ా% నగరాల్లో 52 శాతం లావాదేవీలు యూపీఐ ద్వారా జరుగుతుండగా, కేవలం 33 శాతం మాత్రమే ఆఫ్‌లైన్ అని తేలింది. వేగం, భద్రత, సులభతరం అనే కారణాలతో యూపీఐ వాలెట్లు, డిజిటల్ డెబిట్, క్రెడిట్ చెల్లింపులు ప్రజలు ఎక్కువగా నివేదికలు చెప్పాయి.

హైదరాబాద్‌ను ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల కేంద్రంగా చూస్తున్నారు. తెలంగాణ నగరాల్లో యూపీఐ వినియోగం పెరుగుతున్న వేగం చూస్తుంటే రానున్న రోజుల్లో నగదు రహిత వ్యాపారం మరింత విస్తరించబోతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ రికార్డు హైదరాబాద్ ప్రజల్లో డిజిటల్ పేమెంట్స్‌పై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం.

# రెడ్‌మీ 15సీ – తక్కువ ధరకే పెద్ద డిస్‌ప్లే, వేగం, శక్తి

హైదరాబాద్ , డిసెంబర్ 6, మనగళం, తక్కువ బడ్జెట్‌లో పెద్ద తెర, మంచి కెమెరా, పటిష్టమైన బ్యాటరీ కోసం ఎదురుచూసే వారి కోసం రెడ్‌మీ నుంచి కొత్త కానుక వచ్చింది. రెడ్‌మీ 15సీ పేరుతో కొత్త 5జీ స్మార్ట్‌ఫోన్‌ను సంస్థ భారత మార్కెట్లో విడుదల చేసింది. మూడు వేరియంట్లు, మూడు రంగుల్లో వచ్చిన ఈ ఫోన్ అమ్మకాలు డిసెంబర్ 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ధరలు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా నిర్ణయించబడ్డాయి.

మిడ్‌నైట్ బ్లాక్, మూన్‌లైట్ బ్లూ, డస్క్ పర్పుల్ వంటి ఆకర్షణీయ రంగుల్లో లభ్యమయ్యే ఈ ఫోన్‌లో 4 జీబీ %=ూవీ% వేరియంట్ ధర 12,499 రూపాయలు, 6 జీబీ వేరియంట్ 13,999 రూపాయలు, 8 జీబీ వేరియంట్ 15,499 రూపాయలుగా నిర్ణయించారు.

రెడ్‌మీ 15సీ ప్రధానంగా భారీ డిస్‌ప్లేను కోరుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టే కనిపిస్తోంది. 6.9 అంగుళాల అడాప్టివ్‌సింక్ తెర వినియోగదారుడికి పెద్ద విజువల్ అనుభవాన్ని ఇస్తుంది. 120%ఎం% త్వరిత రిఫ్రెష్ రేట్ వల్ల స్క్రోలింగ్ మరింత మృదువుగా, గేమింగ్ మరింత సాఫీగా సాగుతుంది. కళ్లపై ఒత్తిడి లేకుండా ఉండేందుకు ఈ డిస్‌ప్లే ప్రత్యేకంగా ధృవీకరించబడింది.

ప్రాసెసర్ విషయంలో మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్ అందించడంతో 5జీ కనెక్టివిటీతో పాటు రోజువారీ వినియోగం వేగంగా సాగుతుంది. హైపర్‌ఓఎస్ 2 ఆపరేటింగ్ సిస్టమ్ ఫోన్ పనితీరును మరింత తేలికగా, చురుకుగా మారుస్తుంది.

కెమెరా విభాగంలో 50 మెగాపిక్సల్ వెనుక కెమెరా, 8 మెగాపిక్సల్ ముందు కెమెరాతో ఫోటోలు, వీడియోలు మరింత స్పష్టంగా అందనున్నాయి. పెద్ద బ్యాటరీ కోరుకునే వారి కోసం 6000 ఎంఏహెచ్ శక్తివంతమైన బ్యాటరీ పెట్టబడింది. 33వాట్ల త్వరిత ఛార్జింగ్‌తో అర్ధ గంటలో 50 శాతం ఛార్జ్ అవడం ఈ ఫోన్ ప్రత్యేకత.

ఇతర సౌకర్యాల్లో 5జీ నెట్‌వర్క్, వై-ఫై, బ్లూటూత్, ఐఆర్ బ్లాస్టర్, పక్కనే అమర్చిన ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 3.5ఎంఎం ఆడియో జాక్ వంటి వినియోగదారులకు అవసరమైన అన్ని ఫీచర్లు ఉండడం ఈ ఫోన్‌ను మరింత పూర్తి ప్యాకేజీగా నిలబెట్టాయి.

తక్కువ ధరలో ఎక్కువ ఫీచర్లు అందించే ఈ కొత్త రెడ్‌మీ 5జీ ఫోన్‌మధ్యతరగతి, విద్యార్థులు, సాధారణ వినియోగదారులకు మంచి ఆప్షన్‌గా నిలిచే అవకాశముంది.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.